దివ్యాంగుల పట్ల మానవత్వం చాటుకున్న కలెక్టర్

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: జిల్లాలోని దివ్యాంగుల పట్ల జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకొని, అక్కడి కక్కడే పరిష్కరిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈకార్యక్రమంలో సీతానగరం మండలం చినబోగిల నుంచి చుక్క సత్యనారాయణ కలెక్టరుకు అర్జీని అందజేస్తూ, తనకు చేతి కర్రలు ఇప్పించాలని కోరారు. తక్షణమే కలెక్టర్ స్పందిస్తూ చేతికర్రలను పంపిణీ చేశారు. అలాగే సాలూరులోని బంగారమ్మ కాలనీకి చెందిన చలమల రజనీ శతశాతం దివ్యాంగురాలు అయినందున ప్రస్తుతం మంజూరు చేస్తున్న రూ.6వేల పింఛనును రూ.15వేలకు పెంపుదల చేయాలని ఆమె తల్లి సీహెచ్.గౌరీ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు, ఇతర జిల్లా అధికారులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికార ప్రతినిధి రమణ తదితరులు పాల్గొన్నారు.

గాలి కుంటువ్యాధి పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ పోస్టరును విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జరిగిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎస్. మన్మధరావు, ఇతర అధికారులు పాల్గొని సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

రైతులకు అవసరమైన ఎరువలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సరఫరా చేయాలి

- యూరియాను తక్షణమే రైతులకు అందించాలి
- స్థానిక తహసిల్దార్‌కి విజ్ఞాపన పత్రం అందించిన సీపీఐ

విశాలాంధ్ర-పాలకొండ : ఎరువుల కోసం రైతులు మండుటెండల్లో క్యూ లైన్లు కట్టి ఎరువు అందక రైతులు ఆందోళన చెందుతున్న రైతులు రోడ్లకెక్కితే అరెస్టు చేస్తామని బెదిరించడం సిగ్గు చేటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాలకొండ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వ చేతగానితనానికి ఇది నిదర్శనమని ఆయన అరెస్టుకు భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చరించారు. పాలకొండ నియోజకవర్గ పరిధిలో సుమారు 60 వేల ఎకరాలు ఖరీఫ్ సీజన్లో వివిధ పంటలు సాగు అవుతుండగా తక్షణమే 6 వేల మెట్రిక్ టన్నులు యూరియా అవసరమైనప్పటికీ నేటికీ 4000 మెట్రిక్ టన్నులు మించి రాకపోవడంతో రైతులు వేలాది రూపాయలు పెట్టిన పెట్టుబడులు నష్టపోవాల్సి వస్తుందని తక్షణమే కావలసినంత ఎరువులు రైతులకు అందించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాలకొండ నియోజకవర్గం కార్యదర్శి బుడితి అప్పలనాయుడుతో పాటు మండలం కార్యదర్శి ద్వారపూడి అప్పలనాయుడు సిపిఐపార్టీ సీనియర్ నాయకులు నెల్లి సూర్య నారాయణ, బుడితి భారతి, కిమిడి సత్యం నాయుడు తదితరులు పాలకొండ తహసిల్దార్ వారికి సోమవారం విజ్ఞాపన పత్రాన్ని అందించడం జరిగింది అనంతరము స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక కోరమండల్ ఫెర్టిలైజర్స్ వారు వద్ద వందలాది మంది రైతులు మండుటెండలో క్యూలు కట్టి ఎరువుల కోసం వెంపర్లాడగా స్థానిక వ్యవసాయ శాఖ అధికారి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఆన్లైన్ చేసి ఎరువు ఇస్తామని చెప్పడంతో విసిగి వేసారిన రైతులు పాలకొండ చెక్ పోస్టు వద్ద రాస్తారోకో చేసి ఆందోళనకు సిద్ధమవుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ సిబ్బందితో వచ్చి సమయమానంతో రైతులకు నచ్చజెప్పి వ్యవసాయ శాఖ అధికారులకు మ్యాన్యువల్ గా రైతులకు రసీదులు ఇచ్చి వచ్చిన ఎరువును సరఫరా చేయాలని తెలపడంతో రైతులు ఆందోళన విరమించి తదుపరి ఎరువులను తీసుకువెళ్లడం జరిగింది.మండల తహసిల్దార్ వారు పర్యవేక్షణ చేసి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి కావలసినంత ఎరువు కొరకు పై అధికారులకు డిమాండ్ పంపవలసిందిగా ఆజ్ఞాపించారు. అయినప్పటికీ కావలసినంత ఎరువు లేకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తక్షణమే ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా ఆందోళన చేసేవారిపై అరెస్టు చేస్తామని బెదిరించకుండా రైతుకు కావలసిన ఎరువును అందించాలని లేకుంటే అరెస్టులకి భయపడే పరిస్థితి లేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వానికి హెచ్చరించారు ఎప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ప్రభుత్వం రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని జిల్లాలో రైతులకు కావలసిన ఎరువులను యుద్ధ ప్రాతిపదికన అందించాలని డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డ్ వ్యర్థాల రీసైక్లింగ్‌కు గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా కేంద్రంలో గల రాయగడ రోడ్డు శివారు గల డంపింగ్ యార్డ్ తరలించేందుకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చొరవ తీసుకున్నారని తెలుగు దేశం పార్టీ కార్యవర్గం సభ్యులు తెలిపారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు తరుణి అసోసియేట్స్‌కి వర్క్ పర్మిట్ ఇవ్వడం జరిగిందన్నారు. సోమవారంనుంచే ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు బోనెల విజయచంద్ర ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో అతి కీలక సమస్య అయిన పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో గల డంపింగ్ యార్డ్ క్లీనింగ్ అండ్ రీసైక్లింగ్ ప్రాసెస్ అని, అది నేటికి నెరవేరిందన్నారు.ఈ ప్రక్రియలో స్వచ్ఛాంధ్ర మిషన్‌తో పాటు భాగస్వామ్యమైన తరుణి అసోసియేట్స్ సిబ్బంది ఈ ప్రక్రియ గుర్చి తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన సుమారు 20వేల టన్నులకు మించిన వ్యర్థాలను, పర్యావరణ సురక్షిత విధానాల్లో, ప్రాసెసింగ్ చేసి ప్లాస్టిక్, ఆర్డియల్, స్టోన్, పేపర్ వేస్ట్, మెటల్, గ్లాస్ వ్యర్థాలను వేరు చేసి వాటిని రీసైక్లింగ్ పద్ధతిలో ఉపయోగపడే విధముగా ముడిసరుకుగా ఆయా సంబంధిత పరిశ్రమలకు పంపించడం జరుగుతుందన్నారు. తద్వారా ఇక్కడ కీలక సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ కు సుమారు 3 నెలలలో పరిష్కారం రానుండడం పార్వతీపురం పట్టణ అభివృద్ధికి, శాసన సభ్యులు చేసిన కృషికి, కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన చేస్తున్న పురోగతికి నిదర్శనం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బెలగాం జయప్రకాష్, బార్నల.సీతారాం, కౌన్సిల్ సభ్యులు టి.వెంకటరావు, ఎం.రవికుమార్, బడే గౌర్నాయుడు, కోరాడ నారాయణరావు, సీనియర్ నాయకులు డాక్టర్ గరిమెళ్ళ భానుప్రసాద్, కోలా మధుసూదనరావు, సారికగణేష్, భాష, పారినాయుడు, పాలకొండ రాజశేఖర్, బలగ మధుసూదనరావు,తదితరులు పాల్గొన్నారు.

యస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

విశాలాంధ్ర-కురుపాం : ఆదివాసీ ప్రాంతాల్లో అక్షరాస్యత శాతం పెంచేందుకు విద్యాశాఖ తోపాటు ప్రతీఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి సూచించారు. సోమవారం మండలంలోని బియ్యలవలసమండల పరిషత్ పాటశాలలో యస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో జె ఉమ మహేశ్వరి చేతులు మీదుగా నోట్ బుక్స్, స్టడీ కిట్లు43మంది విద్యార్థులు కు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో అక్షరాస్యత మెరుగు పరచడానికి ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు, ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని గిరిజన ప్రాంతాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అలాగే బియాలవలస పంచాయితీ పరిధిలోని అన్ని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కు నోట్ బుక్స్ అందిస్తున్నట్టు యస్ సంస్థ కార్యదర్శి షేక్ గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఓ పి ఆర్ డి వెంకట నాయుడు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎఈ, వేణుగోపాల్ పాఠశాల ఉపాధ్యాయులు మజ్జి ఉపేంద్ర, కృష్ణ రావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

సీపీఐ నేతలు ధ్వజం

విశాలాంధ్ర-బెలగాం : రైతులకు అత్యవసరంగా అవసరమైన ఎరువులు సకాలంలో అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఐ పార్టీ నాయకులు, రైతు సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. వానాకాలం వ్యవసాయ పనులు ఊపందుకున్న ఈ దశలో ఎరువుల కొరత రైతుల ఆందోళనలకు కారణమైందన్నారు. ప్రభుత్వం ఎరువుల సరఫరా కోసం తగిన ఏర్పాట్లు చేయలేక పోవడం వలన మార్కెట్లో అధిక ధరలకు ఎరువులు విక్రయించబడుతున్నాయని వారు ఆరోపించారు. గిట్టుబాటు ధరలతో ఎరువులు అందకపోవడం రైతులను మరింత కష్టాల్లోకి నెడుతోందని రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై సున్నితంగా స్పందించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని వారు దుయ్యబట్టారు. ఎరువులు సకాలంలో అందించకపోవడం వలన విత్తనాలు వేసిన పొలాలు ఎండిపోతున్నాయని పంట దిగుబడులు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల శ్రమ వృథా కాకుండా వెంటనే జిల్లాలో సరిపడ ఎరువులు పంపిణీ చేసి, రైతులకు గిట్టుబాటు ధరతో అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులకు సరైన అవగాహన లేక ఈ విధంగా జరిగిందని విమర్శించారు. ముందుగా స్థానిక గ్రోమోర్ సెంటర్ వద్ద రైతులతో కలిసి ధర్నా చేసి అనంతరం స్థానికంగా ఎరువుల కోసం రైతుల పడుతున్న ఇక్కట్లను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ కు వివరించి వినతిపత్రం అందజేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్వీఎస్ కుమార్, ఈవి నాయుడు, సింహాద్రి దుర్గారావు, సింహాద్రి కిరణ్ కుమార్, చీపురుపల్లి విజయ్, సిహెచ్ కిషోర్, రమేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

గ్రహణం సమయంలో తింటే ఏదో జరుగుతుందనడంలో నిజం లేదు

జన విజ్ఞాన వేదిక సభ్యులు వివరణ

విశాలాంధ్ర-బెలగాం : చంద్ర గ్రహణం సమయంలో టిఫిన్, భోజనం లాంటివి చేయకూడదు అలా అయితే ఏదో నష్టం జరుగుతుందని చేసే ప్రచారంలో నిజం లేదని జన విజ్ఞాన వేదిక నాయకులు వివరించారు. ఈ మేరకు పార్వతీపురంలో ఆదివారం రాత్రి 10:30 గంటల సమయంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద టిఫిన్, భోజనం చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్ర గ్రహణం, సూర్య గ్రహణం సమయంలో టిఫిన్, భోజనం చేయకూడదు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు బయటకు రాకుడదు అనేది భ్రమ మాత్రమే అని వివరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలక రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వంగల దాలి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి దనాల చంద్రమౌళి చిన్నారులు గ్రీష్మ, ఉజ్వల, ప్రగతి, మానవి పాల్గొన్నారు.

పాలకొండ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్‌గా ఏ.ప్రసాదరావు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఏ.ప్రసాదరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు పనిచేసిన సిఐ ఎం చంద్రమౌళి విశాఖపట్నం బదిలీపై వెళ్లారు.

గిరిజన ప్రాంతంలో విద్యార్థి మరణాలు ఆపాలి

- పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ రూ.6400 కోట్లను విడుదల చేయాలి
- అరకులోయ డిగ్రీ కళాశాలలో కొత్త భవనాలు, దండకారణ్య జూ. కళాశాలలో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలి
- జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-అరకులోయ : అరకులోయ మండల కేంద్రంలో సోమవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు కళాశాలలో నెలకొన్న సమస్యలపై భారీ ఎత్తున ర్యాలీ ధర్నా నిర్వహించారు .అనంతరం స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి.కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చాలా సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థుల సమస్య పై ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకోవలని ఆయన కోరారు. అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొత్తభవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ, దండకారుణ్య జూనియర్ కళాశాలలో డైనింగ్ హాల్ నిర్మించాలన్నారు. పెండింగ్‌లో ఉన్నా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జి.ఓ.నెం.77ను రద్దు చేయాలన్నారు. పెండింగ్ లో లెక్చరర్ పోస్టు భర్తీ చేయాలన్నారు. ప్రీ మెట్రిక్ హాస్టల్ మాదిరి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో కూడాను అన్ని కాస్మోటిక్స్ సరఫరా చేయాలన్నారు. మెస్ ఛార్జీలు నెలకు రూ. 3000 పెంచాలన్నారు. ఇంకా హాస్టల్స్ లో నెలకొన్నా సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జగదీశ్‌తో పాటు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళను మోసం చేసిన వెటర్నటీ ఏహెచ్‌ఓపై చర్యలకు డిమాండ్

విశాలాంధ్ర-రంపచోడవరం : మహిళను పెళ్లి చేసుకొని మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న రంపచోడవరం సచివాలయం వెటర్నరీ ఏహెచ్‌ఓను తక్షణమే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని మహిళా సమాఖ్య డివిజన్ కార్యదర్శి గోమదుర్గ డిమాండ్ చేశారు. రంపచోడవరం సచివాలయం లో గత నాలుగు సంవత్సరాల కాలం నుండి వెటర్నరీ ఏహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న కొవ్వాసి దుర్గాప్రసాద్ రంపచోడవరం రెడ్డిపేట చెందిన దేవి అనే మహిళను వెంటపడి ప్రేమించానని నమ్మబలికి తనను శారీరకంగా అనుభవించి కొన్నాళ్ల తర్వాత ఆమెను గుళ్లో పెళ్లి చేసుకొని ఇప్పుడు నీకు నాకు సంబంధం లేదని ఆమెపై దాడి చేసి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని దుర్గ ఆరోపించారు. దుర్గాప్రసాద్ అనే వ్యక్తి విధులు కూడా సరిగా నిర్వహించకుండా మహిళలకు మాయమాటలు చెప్పి లొంగదీసుకునే పనిలో ఉన్నాడని ఇలాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అక్రమ సంబంధాల వలన ఎంతో మంది మహిళలు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని, మహిళకు అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేసిన వెంటనే ఉద్యోగస్తులుగా ఉన్నవారిని 24 గంటల్లోపు విధుల నుంచి బహిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఐటీడీఏలో ఉద్యోగస్తుల వలన వేధింపులకు గురవుతున్న మహిళల కు న్యాయం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు అనంతరం పశుసంవర్ధక శాఖ ఏడి గారికి దుర్గాప్రసాద్‌పై బాధిత మహిళ దేవితో కలిసి ఫిర్యాదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. వీరితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఏవో బాలమురళికి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు

ఎంపీడీవో జెడివి ప్రసాద్‌కు సామర్లకోటలో శిక్షణ

విశాలాంధ్ర-కొయ్యూరు : కొయ్యూరు మండల అభివృద్ధి అధికారిక గా పరిపాలన అధికారి బాలమురళికి విశాఖపట్నం జడ్పీ సీఈవో అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ విధులు నిర్వహించే ఎంపీడీవో జీడివి ప్రసాద్ నెలరోజుల పాటు సామర్లకోటలో జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నందున ఉన్నతాధికారులు కొయ్యూరు మండల పరిషత్ పరిపాలన అధికారి బాల మురళి కి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో నెలరోజుల పాటు ఎంపీడీవో బాలమురళీకృష్ణ విధులు చేపట్టనున్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

కేసు నమోదు చేసిన కొయ్యూరు పోలీసులు

విశాలాంధ్ర - కొయ్యూరు : ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో కొయ్యూరు సమీపంలో చోటుచేసుకుంది. వీటికి సంబంధించిన ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తన సొంత పొలంలో వ్యవసాయ పనులు నిమిత్తం టాక్టర్ నడుపుతున్న చంద్రు సింహాచలం(21)అనే వ్యక్తి ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో ట్రాక్టర్ చెట్టుకు ఢీకొని బోల్తా పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి టాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన చంద్రు సింహాచలంను పోస్ట్ మార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు.

విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎంఈఓ-2 గెన్ను

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండలంలోని అరకు సంతబయలుప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి 2 గెన్ను సోమవారం సందర్శించి పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా పదవ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి ఒక్కరు మంచి మార్కులతో ఉత్తీర్ణత అవ్వాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్తు అని ప్రతి విద్యార్థి చదువు పైనే దృష్టి సారించాలని చెప్పారు. నేటి సమాజానికి గుర్తింపు రావాలన్న కేవలం చదువుతూనే సాధ్యమన్నారు. విద్యార్థుల చదువు పట్ల రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని చెప్పారు. దానిని ప్రతి ఒక్క విద్యార్థి చక్కగా వినియోగించి సమాజానికి గుర్తింపు ఉండేలా ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. విద్యాభివృద్ధి మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కూడా మరింత కృషి చేయాలని చెప్పారు.

గంజాయిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం అభినందనీయం

అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి 'పొట్టిక సత్యనారాయణ'

విశాలాంధ్ర-కొయ్యూరు : మన్యంలోమహమ్మారి గంజాయిపై రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం అభినందనీయమని అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. గంజాయితో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనే సదుద్దేశంతో మన్యంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వము, అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యలు అందరూ హర్షించదగ్గ విషయమని అయితే ఎప్పుడో 10 ,15 సంవత్సరాలు క్రితం గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులపై నేడు అకారణంగా వారిపై కేసులు నమోదు చేయడం సమంజసం కాదన్నారు. ఈ విధంగా ప్రభుత్వం వ్యవహరించడంతో అనేకమంది. నిరుపేద గిరిజనులు జైల్లో మగ్గుతున్నారని వారికి కనీసం బెయిల్ పెట్టె ఆర్థిక స్తోమత కూడా ఆ కుటుంబాలకు లేకపోవడంతో వందలాదిమంది గిరిజన యువత జైలులో ఉన్నారని తెలిపారు. వేలాది కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న గంజాయి పై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వెన్నుదన్నుగా నిలుస్తుందని అన్నారు .అయితే అభం శుభం తెలియని కొంతమంది యువకులను గంజాయి కేసులు పేరుతో వేధించడం సమన్యాసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవంగా గంజాయి తో సంబంధం ఉన్న వ్యక్తులను కేసులు పెట్టి జైల్లో పెట్టిన పర్వాలేదు కానీ అన్యం పుణ్యం తెలియని ఎప్పుడో తెలిసి తెలియక చేసిన పాపానికి నేడు అనేకమంది యువకులు బలవుతున్నారని అన్నారు. ఇప్పటివరకు గిరిజన ప్రాంతంలో గంజాయిలో పట్టుబడిన యువకులు పొట్టకూటికోసం గంజాయి మోసుకు వెళ్తూ, రహదారులు చూపిన పాపానికి బలైపోయిన యువకులే అధిక శాతం మంది ఉన్నారని అన్నారు. ప్రభుత్వము గిరిజన ప్రాంతంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు గిరిజన ప్రాంతంలో యువతను చైతన్యం చేయడం వ్యవసాయ రైతాంగానికి ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు వంటివి సరఫరా చేయడం మంచి పరిణామమే అని అన్నారు అదేవిధంగా కొన్ని గిరిజన ప్రాంతాల్లో గిరిజనులే స్వచ్ఛందంగా రోడ్లపైకి తరలివచ్చి గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూ ర్యాలీలు, కూడా చేపట్టిన సంఘటనలు అనేక చోట్ల జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం వాస్తవంగా గంజాయితో సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు చేపట్టి ఎప్పుడో కేసుల్లో ఉన్న పాపానికి ఇప్పుడు అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం సమంజసం కాదని పొట్టిక సత్యనారాయణ హితవు

రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలంలోని రేఖరైతు భరోసా కేంద్రాల్లో సోమవారం ఎంపీపీ కారం లక్ష్మి,ములకన పల్లి సర్పంచ్ సవలం మారయ్య,పెద్దమట్ట పల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి చేతుల మీదుగా ఎరువులు పంపిణీ చేయడం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ములకనపల్లి కుందులూరు గ్రామపంచాయతీలకు చెందిన రైతులకు యూరియాను అందించడం జరిగింది. గోదావరి వరదల కారణంగా ముల్కనపల్లి ఆర్బికె కేంద్రానికి వెళ్ళవలసినటువంటి యూరియా లోడు రహదారి లేని కారణంగా రేకపల్లిలో దించడం జరిగింది. అట్టిలోడును అగ్రికల్చర్ సిబ్బంది ఆధార్ కార్డు ఆధారంగా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని. ఇక్కడి నుంచి అట్టి యూరియా కట్టలను వారి గ్రామాలకు తీసుకెళ్లడానికి రైతులు నా నా ప్రయాసలు పడ్డారు. అన్నవరం ఉమ్మడివరం గ్రామాల మధ్య బ్రిడ్జి పడిపోవడంతో సుమారుగా 40 గ్రామాల ప్రజలు తమ వ్యవసాయాలకు సంబంధించి పనిముట్లు ఎరువులు తీసుకు వెళ్ళడానికి నాన్న అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే తాత్కాలంగా వంతెన నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ సిపిఎం మండల నాయకులు కారం సుందరయ్య, గుండెపోడి లక్ష్మణరావు, అగ్రికల్చర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్థాంతరంగా నిలిచిపోయిన రైతు భరోసా కేంద్రం నిర్మాణం

విశాలాంధ్ర-జీకే విధి : గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ ఏబులం గ్రామం వద్ద అర్థంతరంగా నిలిచిన రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణం. ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు. పూర్తికాని రైతు భరోసా కేంద్రం నిధులు వృధా అయ్యాయని మండల పీసా కమిటీ కార్యదర్శి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ అన్నారు. రైతు భరోసా కేంద్రం లేక రైతులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఏబులం గ్రామాన్ని సందర్శించిన కూటమి నాయకులు ను గ్రామ ప్రజలు తమకు అసంపూర్ణంగా ఉన్న రైతు భరోసా కేంద్రం పూర్తి చేయాలని వేడుకున్నారు. రైతుల ఆవేదన చూసిన కూటమి నాయకులు వెంటనే రింతాడ ఉప సర్పంచ్ ను కలిసి భవన నిర్మాణం పూర్తయ్యేలా చూడమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ కార్యదర్శి గబుల్లంగి గణేష్, గ్రామ పెద్దలు వంతల టిసోబాబు, వార్డు మెంబర్ కంకిపాటి సతీష్, జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, జనసేన పంచాయతీ అధ్యక్షులు కొయ్యం సిద్దు ,టిడిపి నాయకులు వంద్రంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వంచుల పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర- జీకే వీధి : జి.కె.వీధి మండలం వంచుల పంచాయితీ జన సైనికులు, మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ఎంపీడీఓ ఇమ్మానేయెల్‌ని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాల్వతో సన్మానించి అభినందనలు తెలిపారు. వంచుల పంచాయితీలో అభివృధి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరమని వంచల పంచాయతీ జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు కూడా మధుకుమార్ అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పాంగి శ్రీను, సోషల్ మీడియా ఇన్చార్జి అరడ కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు వనపల ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా సొలబం సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా సరమండ. ధనుంజయ్‌ను మండల ఉపాధ్యక్షులుగా మొస్య. రవి, మాసాడి. శ్రీనివాస్, కోరాబు నాగమణి ను కార్యదర్శులుగా ఉగ్రెంగి ధర్మారావు, వండ్లబు సత్యనారాయణనాయుడు, ఆర్.విజయ కుమార్, టి.కళ్యాణి వారిని అలానే జిల్లా కౌన్సిలర్స్‌గా కోరాబు రంజన్ కుమార్, అంగనైని రామచంద్రుడు, అడపా. నీలకంఠం నాయుడు అంబిడి. అనసూయ మరియు కోరాబు నాగమణి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి శెట్టి శాంతకుమారి వ్యవహరించారు. అలానే జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహనరావు పరిశీలకులుగా వ్యవహరించారు.

ఇంటింటికి చెత్తలు సేకరిస్తూ తడి, పొడి చెత్తపై అవగాహన

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండల కేంద్రం డుంబ్రిగుడలో పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఇంటింటికి వెళ్లి చెత్తలు సేకరిస్తూ తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు వారి వారి యొక్క నివాస గృహాల్లో వినియోగించిన పనికిరాని చెత్తలను ఎక్కడపడితే అక్కడ పారకుండా తడి చెత్త లను ఒక దగ్గర, పొడి చెత్తలను మరొక దగ్గర నుంచి వేరువేరుగా ప్యాక్ చేసి ప్రతిరోజు ఉదయం పూట వచ్చినప్పుడు పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని చెప్పారు. ప్రతిరోజు ఇలా ప్రతి ఒక్కరు వారి వారి యొక్క నివాస గృహాల్లో వినియోగించిన తడి పొడి చెత్తాలను అందించినట్లయితే ప్రతి ఒక్కరు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ముత్యాలమ్మ, నాగరాజు, నన్నారో తో పాటు మరో ఇద్దరు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, కార్మికుల సమస్యల పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పార్వతీపురం కలెక్టరేట్ గేటు ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిఆర్ఓ హేమలతకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.గౌరీశ్వరరావు, ఆర్.రాము, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇసుక క్వారీలు ఆనివేసి కార్మికులకు పనులు లేకుండా అన్యాయం చేశారని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ గత వైసిపి ప్రభుత్వం 1214 మేమో జారీచేసిందని తెలిపారు. ఫలితంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురిఅయ్యారని వాపోయారు. గత ఎన్నికలకు ముందు కూటమి పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధలస్తామని బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయిస్తామని హామీ ఇచ్చారనీ, దాంతో గత వైసిపి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొన్న భవన నిర్మాణ కార్మికులుకి చంద్రబాబు గారు పెట్టిన మ్యానిఫెస్టోను గురించి విశ్వసించి ఓట్లు వేశారని, ఫలితంగానే కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడిందని అన్నారు. కావున ఇకనైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డుని పునరుద్ధరించాలని, గతంలో శాంక్షన్ చేసి పెండింగులో ఉంచిన క్లైములకు వెంటనే నిధులు చెల్లించాలని, 1234 మెమోను రద్దు చేసి కార్మికులకు సంక్షేను పథకాలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చెయ్యాలనుకుంటున్న భవననిర్మాణ కార్మికులకి నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దుచేయాలని, కార్మికుల సంక్షేమపథకాల అమలు కోసం ఉద్దేశించి వసూలుచేసిన సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చెయ్యాలని, వివిధ సందర్భాల్లో గత ప్రభుత్వాలు అక్రమంగా తీసుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను తక్షణమే తిరిగి చెల్లించాలని, అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు గృహనిర్మాణాలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సబ్సిడితో కూడిన లోన్లు ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల్లో అమలౌతున్నట్లుగా భవన నిర్మాణ కార్మికులకు మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగడం భాష, రాంబాబు, రాపాక శ్రీను, ముక్కు చంద్రరావు, గెంబలి హరి, సిఐటియు నాయకులు రెడ్డి వేణు, బి.సూరిబాబు, ఎస్.ఉమామహేశ్వరరావు, పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి : కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని హితవు పలికారు.కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ వినతుల స్వీకరణ కార్యక్రమం సోమవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమ లత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణితో కలిసి ప్రజల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసిన అనంతరం పరిష్కారం చూపాలని తెలిపారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కారం కావాలని తేల్చిచెప్పారు. ఈ విధమైన చర్యలతో అర్జీలు పెండింగ్ ఉండవని, నాణ్యతా లోపంతో అర్జీలు రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. దిగువ స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లి పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అర్జీకి ఎండార్స్ ఇవ్వాలని, ఇచ్చిన అర్జీలపై జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఏటీఎం తరహాలో స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా సకాలంలో లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు తో పాటు రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ సమీపంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్లేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ఏటీఎం తరహాలో స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం డివిజన్లోని అడ్డతీగల మండలంలో 11148 స్మార్ట్ రేషన్ కార్డులు, దేవీ పట్నం మండలంలో 9057 స్మార్ట్ రేషన్ కార్డులు, గంగవరం మండలంలో 8067 స్మార్ట్ రేషన్ కార్డులు, మారేడుమిల్లి మండలంలో 5446 స్మార్ట్ రేషన్ కార్డులు, రాజోవొమ్మంగి మండలంలో 12571 స్మార్ట్ రేషన్ కార్డులు, రంపచోడవరం మండలంలో 10396 స్మార్ట్ రేషన్ కార్డులు, వై రామవరం మండలంలో 8182 స్మార్ట్ రేషన్ కార్డులు రంపచోడవరం డివిజన్లో 64867 స్మార్ట్ రేషన్ కార్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా చింతూరు డివిజన్లోని చింతూరు మండలంలో 11629 స్మార్ట్ రేషన్ కార్డులు, కూనవరం మండలంలో 8236 స్మార్ట్ రేషన్ కార్డులు , వి.ఆర్.పురం మండలంలో 8101 స్మార్ట్ రేషన్ కార్డులు, ఏటపాక మండలంలో 13741 స్మార్ట్ రేషన్ కార్డులు చింతూరు డివిజన్లో మొత్తం 41707 స్మార్ట్ రేషన్ కార్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలో 11 మండలాల్లో 106574 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు ఈ స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయాలకు సంబంధించిన సిబ్బందితో ఆయా మండలాలకు సంబంధించిన గ్రామాల ఇండ్లకు వెళ్లి ఈ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా ఈ స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేసే విధంగా 185 స్మార్ట్ ఈపాస్ మిషన్లు సంబంధిత రేషన్ షాప్ డీలర్లకు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా స్మార్ట్ రేషన్ కార్డులు శాసనసభ్యులు వారితోపాటు మండలానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులతో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయడం జరిగింది.అదేవిధంగా దీపం పథకం ద్వారా 5 కేజీల గ్యాస్ సిలిండర్ పొందిన నిరుపేద కుటుంబాలకు 14.2 గ్యాస్ సిలిండర్ మార్చుకునే విధంగా వెసులుబాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మార్పు రెండు వారాలలో ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డ్ ద్వారా లబ్ధిదారులు ఏటీఎం తరహాలో రేషన్ పొందవచ్చు అని అదేవిధంగా టైము ఆదా అవుతుందని ఆమె అన్నారు. సాంకేతిక లోపాలు లేకుండా లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేసే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ప్రతి రేషన్ డిపోలో అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో స్మార్ట్ రేషన్ కార్డ్ ద్వారా ఎటువంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు రేషన్ సప్లై చేయాలని లేనియెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు, 185 ఈపాస్ యంత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె దేబోరా సునీత,ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి సభ్యురాలు పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, సర్పంచ్ మంగ బొజ్జయ్య, ఎంపీటీసీ సభ్యురాలు ఉలవల లక్ష్మి,మండల ప్రత్యేక అధికారి పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, తాహసిల్దార్ బాలాజీ,ఏ ఎస్ ఓ విజయ భాస్కర్ జనసేన నాయకులు

అడవి తల్లి జోలికి వస్తే ఉపేక్షించేది లేదు

ఆదివాసి గిరిజన సంఘం హెచ్చరిక

విశాలాంధ్ర-అరకులోయ : ఆదివాసులకు అన్యాయం చేసే విధంగా అడవి తల్లి బిడ్డలను అడవి నుండి తరిమి వేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన జీవో నెంబర్ 51ని తక్షణమే రద్దు చేయాలని లేకపోతే ఉపేక్షించబమని ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పలనర్స హెచ్చరించారు. ఆదివాసి హక్కులు చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా అటవీ హక్కుల చట్టాలకు విరుద్ధంగా, పీసాచట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడా కంపెనీలకు ఏజెన్సీ ప్రాంతంలో ఐడ్రో ప్రాజెక్టు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం దురదృష్టకరం అన్నారు.బడా కంపెనీల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాని, నవయుగ కంపెనీలకు హైడ్రో ప్రాజెక్టు నిర్మాణ అనుమతులను జారీ చేశాయని ఇది చట్ట విరుద్ధమని ఆయన అన్నారు. హైడ్రో ప్రాజెక్టు నిర్మాణాలు చేపడితే ఆదివాసి బిడ్డలకు రక్షణ ఉండదని వారు అడవి నుండి తరలి వెళ్ళవలసి వస్తుందని వారికి ఎక్కడ ఎటువంటి ఉపాధి ఉండదని ఆయన విచారం వ్యక్తం చేశారు. హైడ్రో ప్రాజెక్టు నిర్మాణం వలన అరకులోయ మండల ప్రాంతంలోనే కాకుండా అనంతగిరి, చింతపల్లి ఏజెన్సీ ప్రాంతాలలో వేలాది మంది గిరిజనులు నిరాశ్రయులు అవ్వడమే కాకుండా అనేక అటవీ, జిరాయితి భూములు జల సమాధి అవుతాయని ఆయన అన్నారు. కేవలం అల్లూరి జిల్లా ప్రాంతంలోనే కాకుండా పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా ఆదివాసులు అన్యాయానికి గురి అవుతారని అలాగే రంపచోడవరం ప్రాంతంలోని గిరిజనులకు కూడా అనేక కష్టాలు ఎదురవుతాయని ఆదివాసి ప్రజలంతా హైడ్రో ప్రాజెక్టు నిర్మాణాలు వలన నడిరోడ్డున పడవలసిన పరిస్థితి నెలకొన్నాయని ఆయన వాపోయారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆదివాసుల సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకొని ఈ ప్రాంత వాతావరణ పరిస్థితులు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. జీవో నెంబర్ 51ని రద్దు చేయకపోతే గిరిజన సంఘం,ప్రజా సంఘాలు చూస్తూ ఊరుకోబోవని ఉద్యమాలు ఉధృతం చేస్తాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కళ్ళు తెరిపిస్తాయని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు అప్పలనర్స హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు టి కృష్ణారావు,బుజ్జిబాబు, రామారావు, కిల్లో బుజ్జి బాబు, స్వామి, సూపర్ సర్పంచ్ శ్రీరాములు, పిసా కమిటీ సభ్యులు కిల్లో రామన్న,భీమ, మోహన్,నర్సింగ్, మాజీ ఎంపిటిసి మోహన్,మాజీ సర్పంచ్ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం అన్నదాతలకు తప్పని తిప్పలు

- గంటల తరబడి రైతులు బారులు

- బస్తా యూరియాకు అన్నదాతకు ఇన్ని కష్టాలా...

విశాలాంధ్ర-బలిజిపేట : మండు టెండలో ఒక బస్తా యూరియా కోసం అన్నదాత గంటల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి. ఉదయం నుండి సాయంత్రం వరకు క్యూ లైన్ లో పడిగాపులు పడి నించున్న యూరియా దక్కని పరిస్థితి బలిజిపేట మండలం లో చోటు చేసుకుంది. రైతులకు సకాలంలో చేదోడు వాదోడుగా నిలబడాల్సిన నాయకులు అధికారులు కొంతమంది వ్యక్తులకు బాసటగా నిలుస్తూ రైతన్నకు అన్యాయం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రం బలిజిపేటలో యూరియా పంపిణీలో అధికారులు చేతివాటం చూపించి అన్నదాతకు అన్యాయం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సోమవారం మన గ్రోమోర్ కేంద్రానికి వచ్చిన 400 యూరియా బస్తాల కోసం వివిధ గ్రామాల నుంచి రైతులు చేరుకున్నారు. రైతులకు పంపిణీ చేయాల్సిన యూరియాను పలుకుబడి ఉన్న కొంతమందికి వ్యవసాయ సిబ్బంది సిఫార్సు చేసి పక్కదో పట్టించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో యూరియా కోసం వచ్చిన రైతులు హుసురుమంటూ వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ అధికారి నేతృత్వంలో స్థానిక పోలీసులు సహకారంతో యూరియా పంపిణీకి పూనుకున్నప్పటికీ అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అధిక మొత్తంలో యూరియాను పక్కదోవ పట్టించారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో యూరియా దొరక్క రైతులే ఏం చేయాలో తెలియని దుస్థితి నెలకుంది. అధికారులు స్పందించి రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేయాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

సంతలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: స్థానిక మార్కెట్ యార్డు పశువుల సంతలో ప్రతి గురువారం లక్షల్లో వ్యాపారం జరుగుతున్న మౌలిక సదుపాయాలు మాత్రం కనీసం పైసంత లేదని సిపిఎం పట్టణ కమిటీ విమర్శించింది.సోమవారం డిఆర్ఓ హేమలతకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గల మార్కెట్ యార్డు సంతలో ప్రతి లక్ష్మీవారం పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లు ఎలా అనేక రకాల వస్తు వ్యాపారాలు కూడా లక్షల్లో జరుగుతుందని, అదే రీతిలో పన్నులు కూడా మార్కెట్ యార్డ్ సిబ్బంది వసూలు చేపడుతున్నారని తెలిపారు. వసూలు చేస్తున్న పనులకు న్యాయబద్ధ ప్రకారం కనీసం మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం అన్యాయమని మండిపడ్డారు. చాలా దూర ప్రాంతాల నుండి వస్తున్న గిరిజనులకు, దళితులకు, వ్యాపారులకు నీటి చుక్క కూడా అంది ఇవ్వలేని పరిస్థితుల్లో అధికారులు సిబ్బంది ఉన్నారా అని ప్రశ్నించారు. వర్షాలు పడితే పూర్తిగా లోనికి వెళ్లలేని పరిస్థితిగా మార్కెట్ యార్డు మొత్తం ఉంటుందని, దానివలన వ్యాపారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కావున, జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి అధిక మోతాదులో పన్నులు వసూలు చేస్తున్న మార్కెట్ యార్డ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, మంచినీరు పెట్టాలని, మరుగుదొడ్లు నిర్మించాలని మార్కెట్ యార్డ్ రోడ్లు శుభ్రం చేసి కొత్త రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చేవారం సంతలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు బి.సూరిబాబు, ఎస్.ఉమా, పి.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి వేణు పాల్గొన్నారు.

నేటి అన్నదాత పోరుకి తరలిరండి

పోస్టర్ ఆవిష్కరణలో వైకాపా నాయకులు

విశాలాంధ్ర-సాలూరు : కూటమి ప్రభుత్వ పాలనలో ఎరువులు బ్లాక్ మార్కెట్కి తరలిపోవడంతో రాష్ట్రంలో రైతులు యూరియా కోసం తిప్పలు పడాల్సిన పరిస్థితి దాపురించిందని వైకాపా సీనియర్ నాయకులు అన్నారు. సోమవారం సాలూరులోని వైకాపా కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమ పోస్టర్ ని విడుదల చేశారు.ఈ సందర్భంగా వైస్ ఎంపిపి రెడ్డి సురేష్,వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఎరువులు బ్లాక్ మార్కెట్ కి తరలిపోవడాన్ని నిరసిస్తూ రైతుకు బాసటగా నిలిచేందుకు వైసీపీ రాష్ట్ర నాయకత్వం సెప్టెంబరు 9 (మంగళవారం) అన్నదాత పోరు కార్యక్రమ నిర్వహణకు పిలుపునిచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా 9వ తేదీన ఆర్డీఓకి వినతిపత్రం అందించనున్నామన్నారు. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాట ధర కల్పించడంతో పాటు ఉచిత భీమా సౌకర్యాన్ని పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలన్నారు. వర్షాల కారణంగా పంట దెబ్బతిన్న రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలన్నారు. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అన్నదాత పోరు కార్యక్రమానికి మండలంలో రైతులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పురోహితుని వలస సర్పంచ్ బంకురు తిరుపతినాయుడు, శివరాంపురం ఎంపిటిసి కళ్ళేపల్లి త్రినాథ, కురుకూటి ఉప సర్పంచ్ సాంబ, వైకాపా యువ నాయకులు నెమలిపిట్ట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ స్కాలర్ షిప్కు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-బెలగాం : డిసెంబర్ 7వ తేదీన జరగబోయే నేషనల్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలకు జిల్లాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి బి. రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ స్కాలర్ షిప్ పరీక్షలు వ్రాయడానికి జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎయిడెడ్ పాఠశాలలు, మండల పరిషత్ ప్రాదమికోన్నత పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుని కుటుంబ సంవత్సరాదాయం రూ:3.5 లక్షలు మించకూడదని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా %ుఎు.ఎంవ.ఖజూ.స్రశీజ.ఱఅ% ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు చెల్లించాల్సిన రుసుము ఓసి, బిసి విద్యార్థిని విద్యార్థులకు రూ:100, ఎస్సి, ఎస్టి విద్యార్థిని విద్యార్థులకు రూ: 50 లను అక్టోబర్ 10వ తేదీలోగా ఆన్లైన్లో చెల్లించాలన్నారు. ఆన్లైన్లో సమర్పించించిన దరఖాస్తును ధృవపత్రాలు, ఫీజ్ రసీదుతో సహా అక్టోబర్ 15వ తేదీలోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ పరీక్ష రుసుమును స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు పార్వతీపురం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ పని దినములలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

గిరిజన విద్యార్థి,ఉపాధ్యాయులపై వివక్ష చూపుతున్న డిఈవో మాకొద్దు

పలు గిరిజన సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం జిల్లాకు రెగ్యులర్ డిఈఓ ను వారం రోజుల్లో నియమించాలని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, ట్రైబల్ రైట్స్ ఫోరం, గిరిజన అభ్యుదయ సంఘం, గిరిజన నిరుద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో డిఆర్ఓ కె. హేమలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పాలక రంజిత్ కుమార్, పల్ల సురేష్, ఇంటికొప్పల రామకృష్ణ, ఆరిక చంద్ర శేఖర్, శంకర్రావు, దుక్క సీతారాం, రొబ్బ లోవరాజు, చెల్లూరి సీతారాం, జట్ల బంగార్రాజులు మాట్లాడుతూ ఇంఛార్జి డిఈఓ రాజ్ కుమార్ గిరిజన ఉపాధ్యాయులను, గిరిజన విద్య పట్ల చిన్నచూపు చూస్తున్నారని వివరించారు. వరుసగా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లా కు రెగ్యులర్ డిఈఓ ను నియమించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో రెగ్యులర్ డిఈఓ ను నియమించాలని లేదంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని తెలిపారు.

నిర్దేశించిన సమయంలో ప్రజా సమస్యల పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారంనాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 12మంది ఫిర్యాదుదారులు రాగా వారినుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎస్పీతో పాటుగా డిసిఆర్బిసిఐ ఆదాం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల లేక శాలలోనే విద్యాభ్యాసం

- తక్షణమే పాఠశాల మంజూరు చేయాలి - పంచాయితీ యువ నాయకుడు దామోదర్

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండలంలోని పోతంగి పంచాయితీ చంప పట్టి గ్రామంలో పాఠశాల లేక సాల లోనే విద్యార్థులు విద్యానభ్యాసిస్తున్నారని పంచాయితీ యువ నాయకుడు దామోదర్ అన్నారు. చంప పట్టి గ్రామంలో ఆయన సందర్శించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలవస్థకు చేరిన పాఠశాల భవనం తుఫాన్ కారణంగా రేకులన్నీ ఎగిరిపోయాయని, గోడలు కూడా పెచ్చులూడిపోయి పడిపోవడానికి సిద్ధంగా ఉండడంతో దీంతో గత్యంతరం లేక చిన్నపాటి సాల ఏర్పాటు చేయడంతో విద్యార్థులు సాలల్లోనే విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. పాఠశాల భవనం లేక వర్షాకాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాఠశాల మంజూరు కొరకు మండల ప్రజా ప్రతినిధులు ఏ ఒక్కరు కూడా చొరవ చూపకపోవడం విచారకరమని చెప్పారు. పాఠశాల మంజూరుకై అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ విషయంపై అధికారులు స్పందించి చంప పట్టి గ్రామంలో నూతన పాఠశాల మంజూరుకై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గిరిజన విద్యార్థుల వసతి గృహాల సమస్యలు పరిష్కారం చేయా

గిరిజన సంఘాల నాయకులు వినతి

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన విద్యార్థుల వసతి గృహాల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం పార్వతీపురం ఐటిడిఎ డిప్యూటీ డైరెక్టర్ కు గిరిజన విద్యార్థి సంఘం, పలు గిరిజన సంఘాల నాయకులు తదితరులు కలసి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో ఉన్న సాలూరు మండలం తోణం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు సంబంధించిన మరుగుదొడ్లకు నీటి సదుపాయం కల్పించాలని అలాగే కురుపాం మండల కేంద్రంలో ఉన్న గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తరగతి గదులు వసతి గృహాలకు అదనపు భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ పలు గిరిజన సంఘాల నాయకులు ఎ.చంద్రశేఖర్, ఐ.రామకృష్ణ, దుక్క సీతారాం, ఆర్.లోవరాజు, సీతారాం, బంగారురాజు

పీహెచ్సీలో సాసా కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.ఉషారాణి అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ప్రతి మూడవ వారం కచ్చితంగా కార్యక్రమాన్ని నిర్వహించి స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యాన్ని నెరవేర్చడంలో సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్కు ఘన సన్మానం

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సాయంత్రం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత, ప్రిన్సిపాల్ కొండ్రు రమేష్ బాబు ను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రసాయన శాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చి దిద్దడానికి ప్రిన్సిపాల్ సేవలను కొనియాడుతూ భవిష్యత్తు లో జాతీయ స్థాయిలో కూడా వారికి గుర్తింపు లభించాలని అభిలషించారు. వృత్తిని నిబద్ధతతో నిర్వహించి నిజాయితీగా ఉండే వ్యక్తి కొండ్రు రమేష్ బాబు అని కొనియాడుతూ వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు పైకి ఎదగాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులను గురువును గౌరవించినవారు తప్పనిసరిగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సన్మాన గ్రహీత ప్రిన్సిపాల్ కొండ్రు రమేష్బాబు అన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ తమ తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి మంచి స్థితిలో ఉండాలనే వారికొరిక నెరవేర్చి ఉత్తమ పౌరులుగా రూపొందాలని ఆయన ఉద్బోధించారు.నేటి బాలలే రేపటి పౌరులనీ వారు చదువుపై దృష్టి పెట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాభివృద్ధికి వినియోగించాలని రమేష్ బాబు పేర్కొన్నారు. ఇంకా అధ్యాపకులు సుశీల , భూలక్ష్మి, విజయలక్ష్మి, సాయి చంద్రిక, దుర్గాప్రసాద్, అప్పలనాయుడు, రాము, చంద్ర శేఖర్, శివయ్య ప్రిన్సిపాల్ సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. కళాశాల విద్యార్థులందరూ ప్రిన్సిపాల్ రమేష్ బాబు ను శాలువాతో సత్కరించి, పువ్వులతో గురుపూజోత్సవాన్ని ఆనందం, సంతోషంతో నిర్వహించి బాగా చదువుకొని కళాశాలకు మంచి ఫలితాలను అందించి ఋణం తీర్చుకుంటున్నారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

విశాలాంధ్ర-చింతపల్లి : డిజిటల్ యుగంలో అక్షరాస్యత అనే థీమ్ యొక్క విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. కళాశాలలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా మాట్లాడిన ఆమె ఆధునిక ప్రపంచంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. 2025 ఏడాదికి గాను " డిజిటల్ యుగంలో అక్షరాస్యత" అనే థీమ్ యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ డి కెజియ, ఇంగ్లీష్ అధ్యాపకులు ఎస్ ఆర్ శ్రీనివాసరాజు, కెమిస్ట్రీ అధ్యాపకులు రవీంద్ర నాయక్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు జగదీష్ బాబు, మ్యాథమెటిక్స్ అధ్యాపకులు గిరిజ శంకర్ లతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డులతో లబ్ధిదారులకు ప్రయోజనం

వైస్ ఎంపీపీ కొండలరావు

విశాలాంధ్ర-హుకుంపేట: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ కార్డులతో రేషన్ లబ్ధిదారుల కు ప్రయోజనం కలుగుతుందని మండల వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు చెప్పారు. మండలం లోని గన్నేరుపుట్టు, చీకుమద్దులలో సోమవారం స్మార్ట్ కార్డులను రేషన్ లబ్ధిదారులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం కొత్తగా ఈ స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుందని, వీటిని లబ్ధిదారులు జాగ్రత్తగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు ఎస్ కృష్ణారావు, సూకురు బొజ్జన్నదొర, వీఆర్వో రమేష్ బాబు, సెక్రెటరీ అప్పన్న, వెల్ఫేర్ అసిస్టెంట్, వార్డు మెంబర్లు కొండ తాబేలి,సురేష్, నాగేశ్వరరా వు, నాయకులు రంగారావు, కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రేఖ పల్లిరైతు భరోసా కేంద్రంలో సోమవారం ఎంపీపీ కారం లక్ష్మి,ములకన పల్లి సర్పంచ్ సవలం మారయ్య,పెద్దమట్ట పల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి చేతుల మీదుగా ఎరువులు పంపిణీ చేయడం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ములకనపల్లి కుందులూరు గ్రామపంచాయతీలకు చెందిన రైతులకు యూరియా బ్యాగులను అందించడం జరిగింది. గోదావరి వరదల కారణంగా ముల్కనపల్లి ఆర్బికె కేంద్రానికి వెళ్ళవలసినటువంటి యూరియా లోడు రహదారి లేని కారణంగా రేఖ పల్లిలో దించడం జరిగింది. అట్టిలోడును అగ్రికల్చర్ సిబ్బంది ఆధార్ కార్డు ఆధారంగా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని. ఇక్కడి నుంచి అట్టి యూరియా కట్టలను వారి గ్రామాలకు తీసుకెళ్లడానికి రైతులు నా నా ప్రయాసలు పడ్డారన్నారు. అన్నవరం ఉమ్మడివరం గ్రామాల మధ్య బ్రిడ్జి పడిపోవడంతో సుమారుగా 40 గ్రామాల ప్రజలు తమ వ్యవసాయాలకు సంబంధించి పనిముట్లు ఎరువులు తీసుకు వెళ్ళడానికి నాన్న అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే తాత్కాలంగా వంతెన నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ సిపిఎం మండల నాయకులు కారం సుందరయ్య, గుండెపోడి లక్ష్మణరావు, అగ్రికల్చర్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అన్నదాతకు పోరు రైతన్నకు బాసటగా వైసీపీ

పార్వతీపురం టౌన్: యూరియా కొరత తీవ్రంగా వేధిస్తు రైతులుకి అవసరమైన యూరియా ఎరువులు సరఫరా చేయలేక కూటమి ప్రభుత్వం పాలనలో రైతన్న తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో యావత్ రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు రేపు 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా గల అన్ని జిల్లా కేంద్రాలలో గల ఆర్డీవో కార్యాలయాలకు రైతులతో కలిసి వైసిపి నాయకులు శాంతి ర్యాలీగా వెళ్ళి రైతుల పంటలకు అవసరమైన యూరియా, ఎరువులు సరఫరా చేయాలని కోరుతూ ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేసే కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గాల పార్టీ సమన్వయ కర్తలు అధ్యక్షతన పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జోగారావు కోరారు.ఆయన సూచన మేరకు పార్వతీపురం నియోజకవర్గం, పురపాలక సంఘం, రూరల్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిదులు, నాయకులు సమక్షంలో క్యాంప్ కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, రూరల్ ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, చందాన ఆనంద్, వైస్ ఎంపీపీ బంకురి రవికుమార్, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు గొర్లి మాధవరావు, కోల సుధాకర్, బంకపల్లి వాసుదేవరావు, దేవుపల్లి నాగరాజు, సీనియర్ నాయకులు రెడ్డి రవి కుమార్, సిరిపురపు ప్రకాష్, సదానందం వందాన నేతాజీ, సంఘం రెడ్డి సందీప్ కుమార్, బుగత నాగరాజు, శనపతి చంద్ర, దివిలి ఉమా, బొంగు సురేష్, పతివాడ గోవింద,

సర్పంచ్ తాడంగి గణేష్, చేరుకుబిల్లి వినోద్ కుమార్, బన్ను, బంటు పోలి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

బలిజిపేట : మండలం ప్రధాన కేంద్రంలో మండల నాయకులు సమక్షంలో అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ రాష్ట్రములో యూరియా కొరత తీవ్రముగా వేధిస్తూ రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సరఫరా చేయలేక కూటమి ప్రభుత్వము పాలనలో రైతన్నకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో యావత్ రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు వైసీపీ శ్రేణులకు ఇచ్చిన పిలుపుమేరకు రేపు 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆర్డీవో కార్యాలయాలకు రైతులతో కలిసి వైసిపి నాయకులు శాంతి ర్యాలీగా వెళ్లి రైతు పంటలకు ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేయాలని జిల్లా పార్టీ అధ్యక్షులకు నియోజకవర్గాల సమన్వయకర్తలు రైతులతో కలిసి ఈ కార్యక్రమము నిర్వహించాలని ప్రజాప్రతినిధులు నాయకులు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు బలిజిపేట వైసీపీ కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ ఎంపీపీ గుడివాడ నాగమణి మాట్లాడుతూ రేపు ఉదయము 10 గంటలకు వైఎస్ఆర్ విగ్రహం వద్ద అన్నదాత పోరు శాంతియుత ర్యాలీ కార్యక్రమం ప్రారంభమై ఆర్డిఓ కార్యాలయం వరకు నడుచుకొని అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు రైతన్నలతో కలిసి పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అలజంగి రవికుమార్ ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం టీ ప్రసాద్ ఎస్ వాసుదేవరావు పి ఎస్ ఆర్ నాయుడు కే గోపి నాయుడు ఎన్ శ్రీనివాసరావు కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేషన్ స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోండి

తెదేపా సీనియర్ నాయకుడు లక్ష్మయ్య, మహేంద్ర

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వం రూపొందించి పంపిణీ చేస్తున్న రేషన్ స్మార్ట్ కార్డ్ లను రేషన్ లబ్ధి దారులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా సీనియర్ నాయకుడు కిముడు లక్ష్మయ్య అన్నారు. లమ్మసింగి పంచాయితీ రావిమాను పాకలు గ్రామంలోని మినీ డిపో దగ్గర సోమవారం రేషన్ లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డ్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన తెదేపా ఐ టీడీపీ ఇంచార్జ్ వి మహేంద్ర, జనసేన నాయకుడు రాజుబాబు కూటమి పార్టీలకు చెందిన ఇతర నాయకులతో కలిసి రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ లబ్ధిదారుల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం రూపొందించిన స్మార్ట్ కార్డులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటుందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాలతో పాటు స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకొని సకాలంలో రేషన్ పొందాలని ఈ సందర్భంగా రేషన్ లబ్ధిదారులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భీమరాజు, బంగారయ్య, సెల్స్ మెన్, మహిళా సంరక్షణ అధికారిని, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ శివప్రసాద్‌కు ఎమ్మెల్సీ విక్రాంత్ పరామర్శ

విశాలాంధ్ర-పాలకొండ : ప్రజాశక్తి సీనియర్ జర్నలిస్ట్ ఎస్.కె శివప్రసాద్‌ను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ సోమవారం శివప్రసాద్ ఇంటికి వెళ్లి పరామర్శ చేశారు. ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసు కున్నారు. పూర్తిగా కొలుకున్నంత వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు ఇటీవల శివప్రసాద్‌కు అనారోగ్య కారణంతో శస్త్ర చికిత్స జరిగింది. ఎమ్మెల్సీతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు వెలమల మన్మధరావు లిల్లీ పుష్పనాదం కనపాక సూర్య ప్రకాష్ లోలుగు విశ్వేశ్వరరావు కిల్లారి మోహన్రావు కిల్లారి రామకృష్ణ కొడెం విజయ్ కుమార్ సాక్షి గాంధీ జర్నలిస్టు కెవి రమణ కాంతారావు తదితరులు ఉన్నారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయండి

విశాలాంధ్ర-సీతంపేట : మండలం తెలుగుదేశం పార్టీ మండల సంస్థాగత ఎన్నికల సమీక్ష సమావేశం సోమవారం పడాల.భూదేవి ఇంచార్జ్ వారి ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయం లో పడాల భూదేవి అధ్యక్షతన సంస్థగత ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ గారు పాల్గొనటం జరిగింది. అనంతరం మండలంలోని నాయకులతో మాట్లాడుతూ మన టీడీపీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయుటకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మండలంలో అన్నీ గ్రామ పంచాయతీలలో గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లను నియమించుకోవాల్ని, అలాగే మండల కమిటీ, అనుబంధ రంగాల కమిటీలు నియోజకవర్గ ఇంచార్జ్ తో సమన్వయము చేసుకుని వేయాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలకూ అందరూ కట్టుబడి

క్రమశిక్షణతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నేన అప్పలనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు సవర మొఖలింగం, దమయంతి నాయుడు,పాలక రాజబాబు, టిపిసి సభ్యులు సవర మాలయ్య, అరిక. లచ్చుమయ్య, కూర్మారావు ఏఎమ్ సి డైరెక్టర్లు మూర, మోహన్, సవర మంగయ్య, జయలక్ష్మి, హెచ్. ప్రసాదరావు, సిమ్మయ్య చంద్రరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ స్మార్ట్ కార్డులు, రాజ్మా విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

పీఏసీఎస్ ఛైర్మన్ అబ్బాయినాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యశ్వంత్

విశాలాంధ్ర-చింతపల్లి: కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ స్మార్ట్ కార్డులు, రాజ్మా విత్తనాలను అటు రేషన్ లబ్ధిదారులు, ఇటు రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ ఛైర్మన్ గెమ్మెల అబ్బాయినాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రొబ్బా యశ్వంత్ అన్నారు. గొందిపాకల సర్పంచ్ సాగిన వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన రేషన్ స్మార్ట్ కార్డులు, రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు కూటమి ప్రభుత్వం రూపొందించిన రేషన్ స్మార్ట్ కార్డులు మరియు రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో లబ్ది దారులకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రేషన్ లబ్ది దారులకు రేషన్ సరుకులు పారదర్శకంగా అందించాలనే సదుద్దేశంతో రూపొందించిన రేషన్ స్మార్ట్ కార్డులు, అదే క్రమంలో సకాలంలో రైతులకు రాజ్మా విత్తనాలు, ఎరువులు అందించాలనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు రేషన్ స్మార్ట్ కార్డులు, రాజ్మా విత్తనాలు, ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు తాంబేలి మోహన్ రావు, వార్డ్ సభ్యులు, డీఆర్ డిపో సేల్స్ మాన్, సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అన్నదాత పోరుబాటను జయప్రదం చేయండి

వైసిపి మండల అధ్యక్షుడు అనిల్

విశాలాంధ్ర-హుకుంపేట : రైతులకు యూరియా ఎరువు బస్తాలు పంపి ణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ల క్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 9న నిర్వహించే అన్నదాత పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల అధ్యక్షు డు పాంగి అనిల్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో వాల్ పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రైతుల కు సకాలంలో ఎరువులు అందకపో వడంతో రైతులు ఇబ్బందులు పడు తున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యా న్ని వ్యతిరేకిస్తూ ఈనెల 9న అన్నదాత పోరుబాట కార్యక్రమం చేపట్టేందుకు పార్టీ అధిష్టానం పిలు పుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపడు తున్నామన్నారు. మండల ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, రైతు విభాగం అధ్యక్షులు, గ్రామపంచా యతీ కమిటీలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు గిరి రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతతో లభోదిబోమంటున్న రైతులు

- వస్తే పంపిణీ చేస్తాం... వ్యవసాయ శాఖ అధికారులు
- ఖరీఫ్‌లో 8100 ఎకరాల్లో వరి సాగు..
- సరాసరి ఎకరానికి బస్తా యూరియా అవసరం
- మునుపెన్నడూ లేని యూరియా కొరత

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని 23పంచాయతీ ల పరిదిలోని 20 రైతు సేవా కేంద్రాలు పరిదిలో రైతులకు ఖరీఫ్ సీజన్లో యూరియా అవసరం కొండంత ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు పంపిణీ చేసింది గోరంత లా ఉండటం తో సకాలంలో అవసరానికి యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు లభోదిబో మంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితి లో అధిక ధరలు కైనా ఎక్కడ దొరుకుతుందో నని ఆత్రంగా ప్రయత్నిస్తున్నారు. యూరియా కొరతపై వ్యవసాయ శాఖ అధికారులు అంచనాలు అధికారికంగా చూపుతున్నా వివరాల్లోకి వెళితే మండలం లోని 20 రైతు సేవా కేంద్రాలు పరిదిలో సుమారు 21వేల ఎకరాల లో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. అందులో2025ఖరీఫ్ లో సుమారు8100ఎకరాల్లో వరి ,59ఎకరాల్లో జొన్న, 1651ఎకరాల్లో పత్తి ,10917ఎకరాల్లో ఉద్యానవన పంటలు చెరకు, అరటి, పామాయిల్, కోకో, జీడీ పంటల సాగు చేస్తున్నారు. వీరికి వరికి ఎకరానికి 30-50కెజి ల యూరియా అవసరం. అలాగే డిఏపి 25-30కెజిలు అవసరం. అలాగే పత్తి ,జొన్న

పంటలకు ఎకరానికి ఒక బస్తా చెప్పున్న అవసరం ఉందని అంచనాలు వేసి సుమారు500మెట్రిక్ టన్నుల యూరియా ,320టన్నుల డిఎపి అవసరం ఉందని ప్రతిపాదనలు పంపారు. మరో 200టన్నుల యూరియా 50టన్నుల డిఎపి రైతులకు అవసరం ఉంది. కానీ కేవలం 12టన్నుల యూరియా ఆరు రైతు సేవా కేంద్రాలు మంజూరు చేయడంతో ఒక్కో రైతు సేవా కేంద్రానికి పంపిణీ చేసి చేతులెత్తేసిన వ్యవసాయ శాఖ అధికారులు. ఈఏడాది అనుకూల మైన వర్షాలు లేకపోవడంతో రైతులు అత్యధిక శాతం ఉడుపుల ద్వారా కాకుండా ఎద పద్ధతి లో వరి విత్తనాలు చల్లారు. వరిచేను ఎదుగుదల బాగుండాలంటే ఎరువుల వాడకం పెరుగుతుంది... ఈ పరిస్థితి మరింత కొరతకు ప్రధాన కారణం అని చెప్పుకోక తప్పనిసరి

ప్రతిపాదనలు పంపించాం... రాగానే పంపిణీ చేస్తాం

మండలం లోని 20రైతు సేవా కేంద్రాలు పరిదిలోని రైతులకు అవసరమైన యూరియా, డిఏపి కోసం ప్రతిపాదనలు గతంలో పంపించాం.అందులో 404 టన్ను యూరియా, 168టన్నుల డిఎపి రైతులకు పంపిణీ పూర్తి చేసామని... ప్రస్తుత పరిస్థితుల్లో అవసరం గుర్తించి 200టన్నుల యూరియా, 35డిఎపి కోసం ప్రతిపాదనలు పంపించాం రాగానే రైతులకు పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి.నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల కొందరు రైతులకు యూరియా ,డిఎపి పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. మరణించిన వారికి ,కొందరు కౌలుకు చేస్తున్న వారికి రైతుల బయోమెట్రిక్ లేకుండా ఇవ్వలేదని తెలిపారు.

యూరియా, డిఏపి కొరత లేకుండా చూడాలి... రైతులు

గత నెల రోజుల నుండి ఏర్పడిన యూరియా, డిఏపి కొరతను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిలో సమస్య గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మండల రైతాంగం కోరుతోంది. గతంలో విడుదల చేసిన యూరియా ,డిఎపి రైతులకు సక్రమంగా అందలేదని కొందరు కి మాత్రమే అందాయని భవిష్యత్ లో ఇలాంటి ఎరువుల కొరత లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

కాఫీ బోర్డు సీఈఓతో ఆత్మీయ సమ్మేళనం

- గిరిజన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాం - కాఫీ బోర్డు సీఈఓ కూర్మనరావు

విశాలాంధ్ర-అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి మండలంలోని చినలబుడు పంచాయతీ పక్కనకుడి పరిసర ప్రాంతాలలో బెర్రీ బోర్ కాఫీ మొక్కలకు పురుగులు పట్టడంతో కాఫీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూర్మా రావు, కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యులు శెట్టి రాజు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ. కాఫీ బోర్డు రమేష్ కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కాఫీ బోర్డు సభ్యుడు జయతి ప్రభాకర్, కాఫీ బోర్డు సభ్యుడు కాఫీ కి సంబంధించిన డిపార్ట్మెంట్ నాంది ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు, ఐటీడీఏ పరిధిలో ఉన్న కాఫీ సంస్థ లెజెన్ వర్కర్లు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. కేంద్ర కాఫీ బోర్డు చీఫ్ ఎడ్యుకేటివ్ ఆఫీసర్ వచ్చిన మూడు గ్రామాల్లో కాఫీ పంటను సందర్శించి గిరిజనులతో ముచ్చటించారు. రానున్న రోజుల్లో మరింత కాఫీ సాగు కుదురుతం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మా గిరి శిఖరానికి రహదారి నిర్మించండి...

- గుండాం గ్రామస్తులు మొర... - అత్యవసర పరిస్థితుల్లో డోలీమోతలే శరణ్యం
- నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి తప్పనిసరి ప్రయాస
- కనీస సౌకర్యాలు లేవని ఆవేదన

విశాలాంధ్ర-కురుపాం : గిరిశిఖరం పైన ఉన్న తమ గ్రామానికి రహదారి నిర్మాణం చేసి మౌలిక వసతులు కల్పించాలని మండలంలోని తిత్తిరి పంచాయతీ ఎగువ గుండాం, దిగువ గుండాం ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న తమ గ్రామానికి కనీస సౌకర్యాలు కు నోచుకోని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం రాళ్ళు తేలిన తమ రహదారిని శ్రమదానం చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి డోలీమోతలతో కొండ దింపి అక్కడ నుంచి అంబులెన్స్ లేదా ఆటోలులో మొండెంఖల్, నీలకంఠ పురం ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. నిత్యవసర సరుకులు కోసం తీవ్రంగా ప్రయాస పడి తీసుకుని వెళ్లి ఆకలి తీర్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చొరవ తీసుకుని తమ గిరిశిఖరానికి శాస్వితంగా రహదారి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

పీ ఫోర్ వెంటనే అమలుపరచాలని రివ్యూ సమావేశం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాడేరు వారి ఆదేశాల మేరకు తహసీల్దార్ వై. సరస్వతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ కాల్ కౌశలం గృహ పన్ను అమౌంట్ శానిటేషన్ స్మార్ట్ రైస్ కార్డ్ డిస్ట్రిబ్యూషన్ కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ ఫోర్ తక్షణమే అమలపరచాలని గ్రామ కార్యదర్శులకు విఆర్వోలకు రివ్యూ తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమములో వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల సరఫరాపై ప్రభుత్వాల వైఖరి ఏమిటి?

- జిల్లాలో ప్రతి రైతుకు ఎరువులు సరఫరా చేయాలి
- అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు

విశాలాంధ్ర-పాలకొండ/వీరఘట్టం : అప్పు అడ్రులే గానీ బావ బతకని చందంగా రైతులు తమ పంటలను రక్షించుకొనేందుకు వానలోను ఎండలోనూ యూరియా కోసం నిరీక్షించినా ఒక బస్తా కూడా దొరకడం లేదని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని రైతులు అధైర్యపడవద్దంటూ కూటమి ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు చెబుతున్నా యూరియా కొరకు అగచాట్లు తప్పడం లేదన్నారు.వ్యవసాయ శాఖ రాష్ట్రంకు సరిపడ ఎరువులున్నాయని, ఇందుకు కావలసిన 6,22 లక్షల టన్నులు కావాలని కేంద్రాన్ని అడిగామని ఈ ఏడాది 5,70 లక్షల టన్నులు అమ్మకాలు జరిగాయని చెబుతున్నా రైతులు ఎందుకు రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి వచ్చిందన్నారు.ఒక్కొక్క మండలానికి 10 నుంచి 20 టన్నులు కేటాయించామని ప్రకటనలు ఇస్తున్నారు.రైతులు ఆందోళన పడవద్దని జిల్లా కలెక్టర్లు చెబుతున్నారు. నారీ శక్తి అని చ ఎబుతుతున్నా నారీ మణులు యూరియా కోసం జుత్తులు పట్టుకుంటున్నారు.తన 60 ఏళ్ల వ్యవసాయ అనుభవంలో ఈ ఖరీఫ్‌కు రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పరిస్థితి వచ్చిందన్నారు.ఎరువులు మాత్రం సొసైటీలను, గ్రోమోర్ కంపెనీలకు సరఫరా అవుతుంది.కానీ అందులో సగం ఎరువులను రాజకీయ నాయకులు హస్తగతం చేసుకుంటే సామాన్య రైతులకు ఎరువులు ఎందుకు దొరకడం లేదు అని ప్రశ్నించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలో ఉండి ఇసికిపోయిన రైతులు బ్లాక్ మార్కెట్ వద్ద కొనుక్కోవడానికి అవకాశం కల్పిస్తున్నారు.కొంత మంది ఎరువుల డీలర్లు బస్తాకు 100 నుంచి 200 వరకు అమ్ముతున్నా చర్యలు తీసుకుంటున్నారే తప్పే వారి లైసెన్సులను రద్దు చేయకపోయారు సోమవారం పాలకొండ కార్గిల్ జంక్షన్లో ఉన్న గ్రోమోర్ కార్యాలయానికి ఎరువుల గుర్చి ఎండలో బారులు తీర్చి నిలబడితే పాస్ పుస్తకానికి ఒక బస్తా యూరియా ఇచ్చారు.తక్కిన వాళ్లు ఎండలో నిలబడ్డా వారికి దొరకక ఊసూరు మనుకొని వెళ్లిపోయారు.ఈ మండలంలో చాలా మంది రైతులు స్వల్ప మధ్య కాలిక రకాలను వేశారు. అవి చిరు పొట్ట దశకు వచ్చాయి.చిరు పొట్ట దశలో యూరియా,పొటాష్ తప్పని సరిగా వేయాలి. లేకపోతే పంట నాణ్యత,దిగుబడి తగ్గిపోతుంది. ఇప్పటి ఎరువుల సరఫరాలో మానేసి రబీలో పుష్కలంగా ఎరువులు సరఫరా చేస్తామన్నారు. అన్నం లేదురా బాబు అంటే పులుసేస్తే బుక్కెస్తామన్న చందంగా ఉంది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి రైతులకు ఇవ్వాల్సిన 85 వేల కోట్ల రాయితీని శఠగోపం పెట్టినట్టే ఆలోచన. కూటమి ప్రభుత్వం దీనిపై శ్రద్ధ చూపకపోతే రానున్న ఎన్నికల్లో తీవ్రపరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుంది ఇప్పటికైనా ప్రతి రైతుకు ఎరువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రసాదరావు డిమాండ్ చేశారు.

జిల్లాలో ఎరువుల కొరతలేదు... రైతులు ఆందోళన చెందవద్దు : కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-సీతానగరం: జిల్లాలో ఎరువుల కొరతలేదని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియాకు ప్రత్యామ్నాయ ఎరువులను వాడడంలో రైతాంగం దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని సూరంపేట గ్రామానికి జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ తో కలిసి విచ్చేసిరైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని రైతుల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఎరువుల కొరత లేదని, తొందరపడి అధిక ధరలకు కొనుగోలు చేయవద్దని, రైతులకు ఇప్పటికే ఎరువులు సరఫరా చేశామని, రైతు సేవా కేంద్రాల్లో మరిన్ని నిల్వలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. రైతుల అవసరాలకు తగిన విధంగా మరిన్ని కంపెనీల నుంచి ఎరువులు సరఫరా కాబోతున్నాయని తెలిపారు. అనంతరం సీసీఆర్సీ కార్డులను రైతులకు పంపిణీ చేసారు.మారుమూల గ్రామాల్లోని రైతులకు సైతం సీసీఆర్సీ కార్డులను పంపిణీ చేస్తున్నామని, దీంతో జరిగే మేలును వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ జిల్లాలో ఎరువుల గూర్చి, సీసీఆర్సీ కార్డులగూర్చి, ఖరీఫ్ పంటల గూర్చి పూర్తిగా వివరించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందించే చర్యలు చేపడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్

ప్రసన్నకుమార్, మండల వ్యవసాయ అధికారి అవినాష్,సహకార సంఘం అధ్యక్షులుజక్కు పకీరునాయుడు, ఏఎంసి డైరెక్టర్ కొత్తాడ భవానీ,నాయకులు బొంగు సురేష్,మర్రాపు సత్యనారాయణ తాన్న సత్యనారాయణ, మర్రాపు యోగేశ్వరరావు, బోగెల గుప్తాదిత్య పట్నాయక్, ఈశ్వరరావు, రమేష్, వెంకటరమణ తదితరులతో పాటు సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు,రైతులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ : 4
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
మంగళవారం 9, సెప్టెంబరు 2025

చోడవరం గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-అడ్డతీగల : దుచ్చర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల చోడవరం గ్రామంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యపై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో నేడు గ్రామాన్ని సందర్శించిన ఎస్సై పార్థసారథి గారు గ్రామస్థులతో మాట్లాడారు. పై అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండాలని, ముఖ్యంగా సారాయి, గంజాయికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రైటర్ సూరిబాబు గారు, మహిళా పోలీసు లక్ష్మి గారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం

- గ్రామాలకు గ్రామాలకు క్లీన్ స్వీప్
- తగ్గేదే లేదంటున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- ఆ గ్రామంలో తన పుట్టింటి జన్ని కుటుంబీకుల అధికం
- పూడి బిటీ రహదారితో 14 గిరిజన గ్రామాలకు లబ్ధి

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట మండలం, రాయిగుడివలస పంచాయతీ, కొండతాడురు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఉప సర్పంచ్ జన్ని లక్ష్మణ నాయకత్వంలో సుమారు 300 మంది తెలుగు దేశం పార్టీలో గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాయి గుడ్డి వలస పంచాయతీకి చెందిన కొండమోసూరు గిరిజన గ్రామానికి చెందిన అంతమంది వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెం యుగంధర్ ఆధ్వర్యంలో కొండమూసురు గిరిజన గ్రామానికి చెందిన సుమారు 300 మంది ఓటర్ల తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 18ఏళ్లలో మా గ్రామానికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని అందుకే పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కుటుంబాలు మాట్లాడుతూ "మన గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ మాత్రమే కృషి చేస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ బాబు మరియు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రాష్ట్రానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, గిరిజన ప్రాంతాలకు తీసుకొచ్చిన పథకాలు చూసి మేమంతా టీడీపీ మీద నమ్మకం ఉంచి పార్టీలో చేరుతున్నాం అని ఆ గ్రామ ఉపసర్పంచ్ జర్నీ లక్ష్మన్నతో పాటు ఆ గ్రామస్తులు తెలిపారు. మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి తమకు అత్యంత ప్రాధాన్యం అని,గ్రామాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని, అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని,స్థానిక అన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ పార్టీ కార్యదర్శి మతల బాలరామ్, పార్టీ ఉపాధ్యక్షులు కొత్తల పోల్ నాయుడు సురేష్ యూత్ అధ్యక్షులు కనకబాబు, ఎంపీటీసీ ఉమామహేశ్వరరావు గిరిజన నాయకులు తో పాటు పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఎస్టి కమిషన్ సభ్యుడిని మర్యాదపూర్వకంగా కలిసిన చట్టు మోహన్

విశాలాంధ్ర-అరకులోయ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యుడిగా నియమితులైన అరకులోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయతీ కేంద్రానికి చెందిన కిల్లో సాయిరాంను ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు అభినందనలు తెలియజేయడమే కాకుండా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మానవ హక్కులు, గిరిజన చట్టాలు, అటవీ హక్కుల చట్టాలను పరిరక్షించడంలో సాయిరాం కృషి జరపాలని ఆయన కోరారు. అలాగే ఎప్పటికప్పుడు ఎస్టీ కమిషన్ సర్వసభ్య సమావేశాలలో గిరిజన ప్రాంత సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎస్టీ కమిషన్ సభ్యుడిగా అరకులోయ ప్రాంతానికి చెందిన కిల్లో సాయిరాం ఉండడం ఆనందదాయకమని ఆయన అన్నారు.కిల్లో సాయిరాం గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తారని నమ్మకంతో ఉన్నామని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన కృషి చేయాలని చట్టు మోహన్ విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ (డిఎల్ఓ) నాయకుడు కొర్రా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ లో పద్మాపురంకు చెందిన సాయిరాం నియమితులవడం ఆనందదాయకమన్నారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషిచేసిన ఆయనకు పార్టీ అధిష్టానం గుర్తించి ఈ పదవి కట్టబెట్టిందని ఈ పదవికి ఆయన న్యాయం చేసి గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కారంలో ముందుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమర్థి నరేష్, సుంకరి కళ్యాణ్,మొస్య రాజు,మొస్య దాసు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం నుండి ఏజెన్సీ గ్రామాలను కలిపి రహదారి నిర్మించాలి

కాకినాడ కలెక్టర్ షణ్మోహన్‌కు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు వినతి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: కాకినాడ జిల్లా ఏలేశ్వరం నుండి ఏజెన్సీ ప్రాంతంలో రాజవొమ్మంగి అడ్డతీగల వైరామవరం మండలాల గ్రామాలను కలిపే ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ కు పి.జి.ఆర్.ఎస్.లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఏజెన్సీలో సుమారు 365 గ్రామాల ప్రజలు 5 పి.హెచ్.సి.లు, 2 సి.హెచ్.సి.లలో వైద్య సేవలు పొందుతూ ఉంటారని తెలిపారు,అయితే ఏదైనా కేసు రిఫరల్ చేసినప్పుడు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి రావాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆ ప్రాంతం నుండి రంపచోడవరం ఏరియా హాస్పిటల్,తదుపరి రాజమండ్రి జిల్లా ఆసుపత్రి,ఆ తరువాత కాకినాడ జిజిహెచ్ కు రావాల్సి వస్తుందన్నారు,ఈ ప్రయాణం గంటల తరబడి సాగడం వల్ల రోగుల ప్రాణాలు మధ్యలోనే గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్య తన దృష్టిలో ఉందని,న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు రావాల్సి ఉందన్నారు.నిధులు విడుదల కాగానే రహదారి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాకినాడ ఆర్అండ్ బి సూపరింటెండెంట్‌ను కూడా లోతా రామారావు కలిసి మాట్లాడిన సందర్భంగా ఎన్.డి.బి. గ్రాంట్ కాంట్రాక్టర్ రోడ్ విస్తరణ చేసారని, కంకర వేయించారని, నిధులు కొరత వల్ల పనులు నిలిచిపోయాయని తెలిపారు,నిధులు మంజూరు కాగానే తొలుత ఈ రహదారి పనులు పూర్తి చేస్తామని తెలిపారు,ఏలేశ్వరం నుండి ఏజెన్సీ ప్రాంతాన్ని కలిపే సుమారు 11 కిలో మీటర్ల రహదారి తక్షణమే నిర్మాణం చేయని పక్షంలో ఆందోళన సిద్ధం అవ్వమని లోతా రామారావు అన్నారు,నిధులు వచ్చాకే రహదారి సమస్య పరిష్కారం కావాలంటే ఇంకో ఐదేళ్లు పడుతుందని ఉద్యమంతోనే రోడ్డు సమస్య పరిష్కారం అవుతుందని ఏజెన్సీ ప్రజలు,ఈ రహదారితో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ప్రయాణికులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని లోతా రామారావు పిలుపునిచ్చారు.కలెక్టర్ ను కలిసినవారిలో కాకినాడ జిల్లా ప్రజాసంఘాల నాయకులు పలివెల వీరబాబు,సూరిబాబు తదితరులు ఉన్నారు.

వ్యాధి బాధిత గ్రామాల్లో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి లబ్బర్తి, లాగరాయి, కింద్రా గ్రామాలలో కీళ్ల నొప్పులతో బాధపడుతున్న ప్రజలకు, గౌరవ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మూడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ప్రజలందరి నుంచి రక్త నమూనాలు సేకరించి, వారికి ఉన్న ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు, కీళ్ల నొప్పులు, జ్వరం వంటి తీవ్ర సమస్యలతో బాధపడుతున్న వారిని వెంటనే పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయాలని అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్‌కి సూచించారు, ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు,గొల్లపూడి పెద్దిరాజు మండలం టీడీపీ ప్రెసిడెంట్, లబ్బర్తి ఎంపీటీసీ మాట్లాడుతూ ప్రజలకు ఉన్న ఇబ్బందులను చూసి చలించిపోయారు. మెరుగైన వైద్యం కోసం బాధపడుతున్న వారిని కాకినాడ, రాజమండ్రి, రంపచోడవరం వంటి పెద్ద ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్యం చేయించాలని అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ, డాక్టర్‌ని కోరారు. అలాగే, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి త్వరగా రిపోర్టులు వచ్చేలా చూసి,మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని గౌరవ ఎమ్మెల్యే గారిని ఫోన్ ద్వారా కోరగా, ఆయన వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు,రాజవొమ్మంగి పీహెచ్‌సీకి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సురేష్, శివ, తేజ, గంగరాజు, చిట్టి బాబు, సుబ్బారావు, మరో చిట్టి బాబు పాల్గొన్నారు.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

విశాలాంధ్ర-చింతూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరికీ విద్య అనే భావనను పెంపొందించడంతో పాటు ఇది అందరి ప్రాథమిక హక్కు అని చాటి చెప్పడం ఈరోజు ముఖ్యోద్దేశ్యం అన్నారు. వ్యక్తులు సమాజాభివృద్ధిలో అక్షరాస్యత పాత్ర ప్రముఖమైనదన్నారు. స్థిరమైన అభివృద్ధికి అధిక అక్షరాస్యత అవసర మన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8న అక్షరాస్యత దినోత్సవం జరుపుకోవడం ద్వారా అక్షరాస్యత ప్రాముఖ్యతను, దాని ప్రగతిని ఎదురయ్యే సవాళ్లను గుర్తు చేసేటట్లువుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ అక్షరాస్యత అనేది వ్యక్తులు తమ హక్కులను పొందేందుకు, సమాజంలో అర్థవంతంగా పాల్గొనడానికి, సామాజిక, ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి మరియు శాంతియుత ప్రపంచానికి దోహదపడటానికి వీలు కల్పిస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ జి. సాయికుమార్ అక్షరాస్యతను ఉద్దేశించి 2025 సం// థీమ్ "డిజిటల్ యుగంలో అక్షరాస్యతను మరింతగా ప్రోత్సహించడం"అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు,ఎస్. అప్పనమ్మ, కె.శకుంతల, కె. శైలజ, ఎమ్. నాగ మోహన్ రావు, ఆర్. మౌనిక,బి. శ్రీనివాసరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తాజంగి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

తాజంగి సర్పంచ్ మహేశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ స్మార్ట్ కార్డులను రేషన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి అన్నారు. మండలంలోని తాజంగి గ్రామంలో రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను పంచాయతీ వార్డు సభ్యుడు కిలో సదాశివ తో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరి మాట్లాడుతూ తాజంగి పంచాయతీ లోని సచివాలయం - 1 లో 842 స్మార్ట్ కార్డులు, సచివాలయం - 2లో 719 స్మార్ట్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రేషన్ లబ్ధిదారులు స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ధనలక్ష్మి, వార్డు సభ్యులు తో పాటు కూటమి నాయకులు పురుషోత్తం. సోలభం నారాయణరావు, సిరిగం మల్లేష్ ,పలాస రామారావు సుందర రావు ,విశ్వనాథం అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

విద్యారంగ సమస్యలపై విద్యాశాఖ మంత్రి సమావేశం నిర్వహించాలి

ఏస్సీ, ఎస్టి, టిఏఫ్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-వీరఘట్టం : డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పింఛను అమలుచేయాలని, ప్రభుత్వం పిఆర్సిని ప్రకటించాలని, డిఏ మరియు సరెండర్ లీవ్ బకాయిలను తక్షణమే చెల్లించి ఉద్యోగ ఉపాధ్యాయులను ఆదుకోవాలని, ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి, వారి స్థానములో డీఎస్సీ 2025 అభ్యర్థులను నియమించాలని, విద్యాశాఖ మంత్రి, విద్యారంగ సమస్యలపై సమావేశం నిర్వహించాలని, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండీ సత్యనారాయణ రెడ్డి, అన్ను వెంకటరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరఘట్టం ప్రధానోపాధ్యాయులు బి సోంబర, ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది, అన్ను వెంకట్రావును ఘనంగా సత్కరించారు.

ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-జీకే వీధి : వైస్సార్సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు,అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచనలు మేరకు గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో సోమవారం ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్న ధాత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జీకే వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం ఉద్దేశించి అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రైతులకు సకాలంలో సరిపడ ఎరువులు,విత్తనాలు అందించడం లేదని, మొలకెత్తి న రాజ్మా చిక్కుల్లు ఇస్తున్నారన్నారు. రైతులకు అరకొర గా ఇస్తూ మొండి చేయి చూపిస్తుంది. ఇటువంటి కూటమి సర్కార్ మోసపూరిత ప్రభుత్వ విధానాలు పై 9 వ తేదీన పాడేరు లో జరిగే ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు -రైతన్న కు బాసటగా వైస్సార్సీపీ సబ్ కలెక్టర్ వినతి పత్రం ఇచ్చే కార్యక్రమానికి జీకే వీధి మండలం లో గల వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరై జయప్రదం చేయాలని జీకే వీధి వైసిపి పార్టీ నాయకులు, వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ కోరారు.

చింతపల్లి : వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కిటుముల సర్పంచ్ గెమ్మెల రమణమ్మ అన్నారు. సోమవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన రైతు పోరుబాటను పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో నేడు (మంగళవారం) పాడేరులో నిర్వహిస్తున్న రైతు పోరు బాటను వైకాపా శ్రేణులతో పాటు మాజీ వాలంటీర్లు, వైకాపా ప్రజా ప్రతినిధులు సమిష్టిగా విచ్చేసి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు.

వైసీపీ నాయకుల మీద చవక బారు విమర్శలు చేస్తే సహించేది లేదు

జీకే వీధి ఎస్టి సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ

విశాలాంధ్ర-జీకే వీధి : ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయలేక ప్రతీ పక్ష వైసీపీ నాయకులు మీద ఆరోపణలు చేయడం జనసేన నాయకులకు తగుదని జీకే వీధి వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఏ పథకం స్థిరంగా అమలు చేసింది లేదని, ఉచిత గ్యాస్ పథకం, మహిళా లకు ఆడబిడ్డ నిధి నెలకు 1500,నిరుద్యోగ భృతి నెల కు 3000 ఎక్కడ? 5 సంవత్సరాలకు 20 లక్షలు ఉద్యోగాలు చొప్పున ఈ ఏడాదిన్నర కాలంలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారని ఆయన అన్నారు. కూటమి నాయకులకు పదవులు వచ్చాయి, తప్పితే అసలైన నిరుద్యోగ యువత కు ఉద్యోగం అందని ద్రాక్ష గా మార్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రతిపక్షం మీద నిందలు ఆరోపణలు చేయడం మాని ప్రజలు కి ఉపయోగ పనులు చేయాలన్నారు. మా పార్టీ నాయకులు మీద జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు అనవసర నిరాధార ఆరోపణలు చేస్తే జగనన్న మా సైన్యం చూస్తూ ఊరు ఊరుకోదున్నారు. ఆరోపణలు చేసే ముందు సరిగ్గా చూసుకోవాలిని ఎవరు పగటి వేస గాల్లో ఎవరు రాత్రి వేస గాల్లో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు తొందర లోనే వస్తున్నాయిన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాతూను లక్ష్మణ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాతృ మరణాలు సంభవించరాదు : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం : గర్భిణీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, మాతృ మరణాలు సంభవించకుండా కార్యాచరణ చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. ఉప జిల్లా స్థాయి ఎండిఆర్ కమిటీ సమావేశం జిల్లా ఆరోగ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. గత నెలలో సంభవించిన గర్భిణీ మృతిపై కమిటీ సమీక్ష జరిపారు. గర్భిణీ నమోదు నుండి వైద్య పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు సకాలంలో నిర్వహించారా, పర్యవేక్షణ ఏ ఆరోగ్య సమస్య కారణంగా రిఫర్ చేశారు వివరాలపై సంబంధిత అన్నవరం పిహెచ్సీ వైద్యాధికారి, సిబ్బందిని ఆరా తీశారు. రిఫరల్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ గర్భిణీకి ఆ సమయంలో నమోదైన ఆరోగ్య సమస్యలు, అందజేసిన చికిత్స వివరాలను వివరించారు. గర్భిణీ మృతికి గల కారణాలపై కమిటీ విశ్లేషించారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ గర్భిణీ ఆరోగ్య రీత్యా వైద్యారోగ్యశాఖ నిర్దేశించిన ప్రతీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, గర్భిణీ ఆరోగ్య విషయమై వైద్య సిబ్బంది జాప్యం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ గొర్లి నాగభూషణరావు, డిఐఓ డా. విజయమోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. పద్మావతి, సూపరింటెండెంట్ నాగశివజ్యోతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగన్మోహన్ రావు, డా. కౌశిక్, బ్లడ్ బ్యాంక్ నోడల్ అధికారి డా. రాజ్, ఎఫ్ఓజిఎస్ఐ డా. పద్మజ, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజ్మా చిక్కుళ్ళు, రేషన్ స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోండి

తాజంగి సర్పంచ్ మహేశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రాజ్మా చిక్కుళ్ళు, రేషన్ స్మార్ట్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి అన్నారు. మండలంలోని తాజంగి పంచాయితీ సచివాలయం 2 లో సచివాలయ ఏవో అనురాధ ఆధ్వర్యంలో రాజ్మా చిక్కుళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె కూటమి పార్టీలకు చెందిన నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోనంగి బాలయ్య పడాల్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఆంద్రాబు లక్ష్మణ్ లతో కలిసి రైతులకు రాజ్మా చిక్కుళ్ళు, అదే క్రమంలో రేషన్ లబ్ధి దారులకు రేషన్ స్మార్ట్ కార్డ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న రాజ్మా విత్తనాలను రైతులు సకాలంలో విత్తు కోవాలన్నారు. అదే క్రమంలో రేషన్ లబ్ధిదారులు రేషన్ స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకుని సకాలంలో రేషన్ సరుకులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజంగి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిలో పురుషోత్తం, పాంగి రాము, బోనంగి బెన్నలింగేశ్వరరావు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ మల్లేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, రైతులు, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు

గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్

105 కేజీల గంజాయి తో పాటు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న 105 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అందుకు బాధ్యులైన ముగ్గురిని అరెస్టు చేసినట్లు చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. సోమవారం ఆయన అందించిన వివరాలు ప్రకారం మండలంలోని అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతుగెడ్డ వంతెన సమీపంలో సోమవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనాలను అనుమానించి తనిఖీ చేయగా రెండు ద్విచక్ర వాహనాలలో గంజాయి అక్రమ రవాణా వెలుగు చూసిందన్నారు. ఇందుకు బాధ్యులైన ముగ్గురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ గంజాయిని ఒరిస్సా రాష్ట్రం రోళ్లగెడ్డ నుంచి లోతుగెడ్డ వంతెన మీదుగా రవాణా చేస్తున్నట్లు గ్రహించడం జరిగిందన్నారు. గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో 20 లక్షల రూపాయలు ఉంటుందని, ముద్దాయిలు ఇద్దరు కిన్నెర్ల గ్రామానికి ఒకరు దోమలగుంది గ్రామానికి చెందిన వారిగా గుర్తించడం జరిగిందన్నారు. అన్నవరం ఎస్సై జి. వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి అక్రమ రవాణాను చాకచక్యంగా చేదించిన పోలీసులను సిఐ వినోద్ బాబు అభినందించారు.

దుప్పులపాలెంలో నేత్రదానంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-అడ్డతీగల : దుప్పులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 40వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ స్పందన గారి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. యెనుపాదం నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కార్నియల్ అంధత్వం కారణాలు, నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోషకాహార లోపం, రసాయ నాలు నేరుగా కంట్లో పడటం, మరియు ప్రమాదాల వలన కార్నియాకు నష్టం కలిగి చూపు కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని వైద్యులు తెలిపారు. అలాగే, మరొకరి నుండి సేకరించిన కార్నియాను కేరటోప్లాస్టీ శస్త్రచికిత్స ద్వారా మార్పిడి చేస్తే మళ్లీ చూపు పొందే అవకాశం ఉందని వివరించారు. నేత్రదానం ద్వారా అనేక మంది జీవితాలు వెలుగులోకి వస్తాయని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రోడ్డు ఇరువైపులా గ్రామస్తుల శ్రమదానం

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం మొండిగెడ్డ పంచాయతీ గుడివాడ గ్రామంలో సోమవారం గ్రామస్తులందరూ కలిసి స్వచ్ఛందంగా రోడ్లు ఇరువైపులా ఉన్న పిచ్చి తుప్పలను తొలగించడం జరిగిందని మొండిగెడ్డ పంచాయతీ జనసేన పార్టీ పంచాయతీ ఉపాధ్యక్షులు కుసంగి వీరబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీలో పరిధి గ్రామాలలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాల్లో రోడ్డు ఇరువైపులా పిచ్చి తుప్పలను తొలగించుకోవాలని ఆయన కోరారు. అలాగే తుప్పలు తొలగించుకోవడం వలన మనకి చాలా మంచిదని రోడ్లుల మీద యాక్సిడెంట్ అవకుండా, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపిస్తాయని రోడ్డు ప్రక్కకి జరిగి వాహన ప్రమాదాలు ఉంచి తప్పించుకోవచ్చు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జే అప్పారావు, కే బంగారయ్య, బి శంకర్ రావు, విసా కమిటీ సెక్రెటరీ గేదెల మహేష్, రామచంద్రరావు, కాశిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-జిమాడుగుల : సోమవారం వంతాల పంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు సర్పంచ్, జి.పద్మ, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, కళ్యాణి, కూటమి నాయకులు, వైస్ సర్పంచ్, తిరుపతమ్మ, వార్డు సభ్యులు వీఆర్వో, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల బాధితులను ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్సీలు పరామర్శ

విశాలాంధ్ర -వి.ఆర్.పురం: రంపచోడవరం నియోజకవర్గం వి.ఆర్.పురం మండలంలో చింతరేవుపల్లి, చిన్నమట్టపల్లిలో గోదావరి వరద ప్రభావిత బాధితులను కలుసుకొని, వరదల కారణంగా ప్రజలు పడుతున్న బాధలు, కష్టాలు స్వయంగా అడిగి తెలుసుకొని అధికారులతో మాట్లాడి అన్ని సౌకర్యాలు అందేలా చూస్తాం అని మీకు ఎప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్. పురం, చింతూరు, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, వైస్ సర్పంచులు వార్డ్ మెంబర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భారీ వర్షానికి కొట్టుకుపోయిన పాడి-రత్నంపేట వంతెన

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పలుచోట్ల కొండ వాగులు ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొండగోకిరి పంచాయతీలో కురిసిన భారీ వర్షానికి పాతపాడి రత్నంపేట గ్రామాల మధ్యనున్న కొండవాగు ఉదృతంగా పొంగి ప్రవహిస్తునడంతో ఈ ప్రాంతంలో రాకపోకలు స్తంభించాయి. భారీ వర్షానికి కొండవాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంవల్ల వంతెన కొట్టుకు పోవటంతో రాకపోకలు పూర్తిగా నిలిచాయి. దీంతో ఇటువైపు వారు అటు అటువైపు వారు ఇటు రాలేని పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న కొయ్యూరు సీఐ శ్రీనివాస రావు అటు ఇటు రాకపోకలు సాగించకుండా ఉండేందుకు రహదారి నిర్బంధించారు. అంతేకాకుండా ఎటువంటి ప్రమాదాలు సంభవించ కుండా ముందస్తు చర్యల్లో భాగంగా వాగులోకి ఎవరు దిగకుండా పోలీస్ సిబ్బందిని కాపలా ఉంచారు. వరదలు తగ్గేంతవరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ వంతెన పై నుండి ఎటువంటి రాకపోకలు సాగించరాదని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.